## పోతిరెడ్డిపాడు

మొదటి పేజీ తరువాయి




తీయుల హక్కు వారికి పోగా మిగిలిన నీటిని మాత్రమే రాయలసీమకు తరలించాలి. అంటే కృష్ణకు మామూలు వరద వస్తే, రాయలసీమకు తరలించడానికి ఒక నెల కూడా పూర్తిగా సమయం దొరకదన్న మాట.

కృష్ణానదిలో మామూలు వరద పరిస్థితులలో 100 నుంచి 150 టిఎంసిలు మాత్రమే మిగులు జలాలు వుంటాయని అంచనా. ఈ ఏడాది వచ్చినట్లుగా విశేష స్థాయిలో వరద వస్తేనే అంతకు మించి నీరు లభిస్తుంది. ఇప్పుడున్న పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం కేవలం మూడు వేల క్యూసెక్కులు. ఆ నీటి ప్రవాహంతో ఒక టిఎంసి నీరు తరలించాలంటే మూడు రోజుల వ్యవధి పడుతుంది. ఆ లెక్కన 100 టిఎంసిల నీరు తరలించాలంటే కనీసం 300 రోజుల వ్యవధి కావాలి. అంటే కృష్ణా మిగులు నీటితో రాయలసీమలో ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా దండగేనన్నమాట. ఈ దృష్టితోనే దీని సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచారు. అంటే రోజుకు నాలుగు టిఎంసిల నీటిని తరలించే వీలు కల్గుతున్నది. అందువల్ల కృష్ణలో కేవలం ఒక నెల పాటు మాత్రమే వరద నీటి సౌకర్యం వున్నా రాయలసీమ ప్రాజెక్టులకు వంద టిఎంసిల నీరు తీసుక వెళ్లవచ్చు.

ఈ లెక్కలు వింటే ఎవరికైనా ఈ రెగ్యులేటర్ సామర్థ్యం పెంచితే కోస్తా, తెలంగాణా ప్రాంతీయులకు ఎందుకు అభ్యంతరం అన్న ప్రశ్న కల్గవచ్చు. కానీ అది అంత సులభంగా తీరిపోయే సమస్య కాదు. వరద నీరు అనే పదానికే కృష్ణా నీటి ఒప్పందంలో స్పష్టత లేదు. శ్రీశైలం రిజర్వాయర్ నిండిన తర్వాత వచ్చేది వరద నీరా; లేక నాగార్జున సాగర్ నిండగానే వచ్చేది వరద నీరా; లేక ప్రకాశం బ్యారేజి దగ్గర పొంగి సముద్రానికి వెళ్లేది వరద నీరా అన్నది ప్రశ్న. ప్రకాశం బ్యారేజి నిండే వరకు ఎదురు చూసి ఆ తర్వాత మాత్రమే శ్రీశైలం నుంచి రాయలసీమకు నీటిని తీసుక వెళ్తే కోస్తా, తెలంగాణా ప్రాంతాలకు ఇబ్బంది లేదు. కానీ ఒకసారి పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ సామర్థ్యం పెంచిన తర్వాత, తమ కళ్ల ముందు నీరు క్రిందకు వెళ్తూ వున్నా చూస్తూ వుండమంటే రాయలసీమ వాసులు వుంటారా అన్నది పెద్ద సంశయం. తమకు నీరు కావలసినప్పుడల్లా దౌర్జన్యంగా గేట్లు తెరిచి నీరు తరలించుక వెళ్లడం వారికి అలవాటు. ఈ దౌర్జన్యంలో ఎమ్మెల్యేలు, ఎమ్పీలు కూడా పాలు పంచుకుంటూ వుంటారు. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల మధ్య నీటి పేచీ వచ్చినప్పుడు జరిగిన జలయుద్ధం; ఇటీవల నంద్యాల ఎమ్పీ శ్రీశైలం గేట్లు బలవంతంగా తెరిపించిన సంఘటన చూస్తే వారు ఆ దౌర్జన్యానికి ఒడిగట్టకుండా వుంటారని భావించలేము.

ఆ సాకు చూపించే టిఆర్ఎస్ సభ్యులే కాకుండా; తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యులు కూడా దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా తమ నీటినంతటినీ దొంగిలించుక పోవడానికి రాజశేఖరరెడ్డి గారు కుట్ర పన్నుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆయన రాయలసీమ వాసి కావడంతో వారి ఆరోపణలకు బలం చేకూరుతున్నది. ఇప్పటి వరకు పెద్దగా మాట్లాడక పోయినప్పటికీ కోస్తా జిల్లాలలోనూ దీనిపై శంకలు, సందేహాలు వ్యాప్తి చెందుతున్నాయి. కృష్ణా డెల్టాలో కరవు అంటే ఎట్లా వుంటుందో ఈ ఏడాదే ప్రత్యక్షంగా అనుభవించి వున్నారు రైతులు. దానితో నీటి విలువ తెలిసి వచ్చింది వారికి. భవిష్యత్తులో ఇటువంటి కరవు కాటకాలు ఎదుర్కోక తప్పదన్న కఠోర వాస్తవాన్ని ఇప్పుడిప్పుడే జీర్ణించుకుంటున్నది కృష్ణా డెల్టా రైతాంగం. ఈ దశలో వున్న నీటికి కూడా ముప్పు అనే ప్రచారం జరగడంతో వారు సైతం ఆందోళన చెందుతున్నారు.

సున్నితమైన ఈ సమస్యను మెళకువతో పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. దీనిపై వరసగా ఆరు రోజుల పాటు అసెంబ్లీలో చర్చ జరిగినా ఒక స్పష్టమైన విధాన నిర్ణయానికి రాలేక పోయారు ప్రభుత్వ ప్రతిపక్ష నేతలు. ఆ చర్చ వల్ల సందేహాలు తొలగడం కంటే ఎక్కువైనాయనడం నిజం. సరైన వివరాలతో, వివరణలతో, లెక్కలతో అన్ని ప్రాంతాల రైతాంగానికి నమ్మకం కల్పించడంతో పాటు; కృష్ణా డెల్టా, తెలంగాణా రైతాంగానికి వున్న రైపేరియన్ హక్కులకు భంగం కలుగకుండా భవిష్యత్తులో చేపట్టబోయే చర్యల మీద కూడా ఒక సమగ్ర ప్రకటన చేయడం ప్రభుత్వం బాధ్యత. లేకుంటే ఈ సమస్య ప్రాంతీయ విద్వేషాలకు దారితీసే ప్రమాదం వుంది.

## కేసు వేసినందుకు సస్పెన్షన్; పేరు తెచ్చినందుకు ప్రమోషన్!

వార్త దినపత్రిక హైకోర్టు విలేకరి పి.శ్రీనివాస్ ఇటీవల ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశాడు. టిఆర్ఎస్ అధినేత నరేంద్ర తన ప్రసంగాలలో వాడుతున్న భాష అభ్యంతరకరంగా వున్నదని; తెలంగాణా తల్లికి రక్తంతో అభిషేకం చేస్తానని, తెలంగాణాలో నెత్తుటి ఏర్లు పారుతాయని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి భంగకరమని, కేంద్రమంత్రిగా వుంటూ హింసను ప్రేరేపించే ప్రసంగాలు చేస్తున్నందుకు శిక్షించాలని కోరుతూ కేసు వేశాడా విలేకరి. ఇది తెలియగానే టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వార్త యజమాని గిరీష్ సంఘీకి ఫోన్ చేసి తీవ్రంగా మందలించాడు. మీ విలేకరి మీకు తెలియకుండా కేసు వేస్తాడా, తెలంగాణాలో అన్ని వ్యాపారాలు పెట్టుకుని తెలంగాణాకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్తారా అని హెచ్చరిక ధోరణిలో మాట్లాడారట కెసిఆర్. దానితో భయపడిపోయిన గిరీష్ సంఘీ వెనువెంటనే ఆ విలేకరిని సస్పెండ్ చేశాడు. ఉద్యోగం నుంచి తొలగించడానికి కూడా ప్రయత్నించాడు. అయితే ఒక్క వారం తిరిగే సరికి పరిస్థితి మారిపోయింది. ఈ కేసు సమైక్య ఆంధ్ర వాదులకు సంతోషం కల్గించిందని, వారంతా వార్తను ప్రశంసిస్తున్నారని కోస్తా జిల్లాల నుంచి పలువురు ఫోన్లు చేసి అభినందించారట. ఆ ప్రశంసలు వినగానే, కేసు వల్ల తనకు మేలు జరుగుతున్నదని భావించిన గిరీష్ సంఘీ ఆ విలేకరిని పిలిపించి, కేసు వేసినందుకు మెచ్చుకుని, ప్రమోషన్ ఇచ్చారట. పత్రికా యజమానుల నాలుక ఎటు చెప్తే అటు తిరుగుతుంది. దానికి నరం తప్ప ఎముక లేదు కదా?

D.T.P. అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మబడును
సెల్: 9347114500, 9347100450, 9866075044




ILA ఇంద్రలోక్ అవెన్యూ
Site :100'- 200' NH5 ల మధ్య RTC వర్క్‌షాపు ప్రక్కన, కోవూరు
వెంటనే ఇళ్ళు నిర్మించదలచిన వారికి
అంకణము 1కి రూ॥ 1000/- తగ్గింపు కలదు.
ప్లాట్లు చూడదలచిన వారికి
మా ఆఫీసు నుంచి వాహన సౌకర్యము కలదు.
ప్లాటు ధరలో 75% లోను సౌకర్యం కలదు.
ICICI Bank Home Loans
Call : 9885531837
శ్రీ 'నివాస' హోమ్స్
S-6 ఫ్లోర్ నెం.2, రావుల షాపింగ్ ఆర్కేడ్,
మద్రాస్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు-3
www.sreenivaasahomes.com



WANGS KITCHEN
Chennai
చైనీస్ రెస్టారెంట్
ఇప్పుడు
నెల్లూరులో!
Wangs KITCHEN
Delightfully Chinese
Twelve years of consistent quality food and service
అదితి క్రిస్టల్
23/1462, (ICICI బ్యాంక్ క్రింద)
దండాయుధపురం, నెల్లూరు - 3.
ఫోన్:2316622
Combo Lunch veg.Rs.65/- , Nonveg.Rs.80/-